# బీఆర్ఎస్‌ను ఆదరించండి



మంథని : ప్లకార్డులతో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్‌వై నాయకులు

మంథని, నవంబర్ 11: మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్‌వై నాయకులు పట్టణంలో శనివారం ప్రచారం చేశారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని మంథని గోదావరి తీరానికి పట్టణంతో పాటు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. దీంతో ఈ బీఆర్ఎస్‌వై నాయకులు ఉదయం నుంచి సాయంత్రం వరకు గోదావరి తీరం వద్ద ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్లకార్డులు చేతిలో పట్టుకొని బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మంథని మండల యూత్ అధ్యక్షుడు కొండ రవీందర్, పట్టణ యూత్ అధ్యక్షుడు కొట్టే రమేష్, యూత్ నాయకులు పూదరి సాగర్‌గౌడ్, కారెంగుల సురేశ్, కొవ్వూరి శ్రీకర్, సంతోష్, నిక్లేష్, పుట్ట మహేష్, బండారి శ్రీకాంత్, ఆజయ్ పాల్గొన్నారు.



రామగిరి : బేగంపేటలో ప్రచారం చేస్తున్న సర్పంచ్, బీఆర్ఎస్ మహిళ నాయకులు

**బేగంపేటలో ఇంటింటా ప్రచారం**

రామగిరి, నవంబర్ 11 : మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఆభ్యర్థి పుట్ట మధు గెలుపు కోసం బేగంపేటలో సర్పంచ్ బుర్ర పద్మ శంకర్ గౌడ్, కళావతి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. గ్రామంలోని మహిళలతో కలిసి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో, పుట్ట మధు చేసిన సేవలను,అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి

పలిమెల,నవంబర్11 : పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని మంథని అసెంబ్లీ ఎన్నికల పరిశీలకుడు సీఎన్ శ్రీధర అధికారులకు సూచించారు. మండలంలోని లెంకలగడ్డ 199 పోలింగ్ కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లోని గదుల్లో ఫ్యాన్లు, తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. వంద శాతం పోలింగ్ నమోదుకు ఓటర్లను చైతన్యవంతం చేయాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ హేమ, ఎంపీడీవో ప్రకాశ్‌రెడ్డి, మహదేవపూర్ సీఐ కిరణ్ పాల్గొన్నారు.



అబ్జర్వర్ శ్రీధరకు స్వాగతం పలుకుతున్న భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖారే

**పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు**

కాటారం, నవంబర్ 11: మంథని నియోజకవర్గంలో ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని మంథని, పెద్దపల్లి శాసనసభ నియోజకవర్గాల సాధారణ పరిశీలకుడు సీఎన్ శీధర అన్నారు. మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ముందుగా కాటారం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లగా ఆయనకు ఎస్పీ కిరణ్ ఖారే పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం డీఎస్పీ కార్యాలయంలో ఎస్పీ, డీఎస్పీలతో సమావేశమై పలు అంశాలు చర్చించారు. గత ఎన్నికల్లో మంథని నియోజకవర్గంలో మావోయిస్టుల ప్రభావం, పోలింగ్ జరిగిన తీరు, పోలింగ్‌శాతం, తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. అనంతరం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఉన్న వసతులు, చేపడుతున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమాల్లో కాటారం సీఐ రంజిత్‌రావు, ఎస్సై అభినవ్, ఆర్ఐ వెంకన్న, కార్యదర్శి శగీర్ ఖాన్ ఉన్నారు.

## బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలుగా గాదె రజిత

రామగిరి నవంబర్ 11 : రత్నాపూర్ గ్రామ పరిధి రాంనగర్ బీఆర్ఎస్ మహిళా విభాగం గ్రామ శాఖ అధ్యక్షురాలిగా గాదె రజితను నియమించారు. ఈ మేరకు మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ కండువా కప్పి అభినందించారు. అదే విధంగా కాంగ్రెస్ నుంచి తాటికొండ నరేశ్, ఇరుగురాల లింగయ్య, పుష్ప, రమేశ్, సాయం శ్రీనివాస్ తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమా పీవీ రావు, జడ్పీటీసీ మ్యాదరవేన శారద కుమార్,పార్టీ మండల శాఖ అధ్యక్షుడు శెంకేసి రవీందర్, ఎంపీటీసీ ధర్మల రాజసంపత్, ఉపసర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి, బత్తిని ప్రశాంత్,అల్లి రమేశ్ పాల్గొన్నారు.

## సాంస్కృతిక పోటీల్లో ఆర్జీ -3,భూపాలపల్లి కళాకారుల ప్రతిభ




బహుమతులు అందుకుంటున్న కళాకారులు

రామగిరి, నవంబర్ 11 : ఈ నెల 9, 10 న బెల్లంపల్లి ఏరియా గోలేటి టౌన్ షిప్‌లో నిర్వహించిన కంపెనిస్థాయి పోటీల్లో ఆర్జీ – 3, భూపాలపల్లి కళాకారులు ప్రతిభ చూపారు. ఇక్కడి కళాకారులు ఆరు విభాగాల్లో బహుమతులు సాధించారు. ఆర్జీ–3 లోని ఓసీపీ–2 లో ఆపరేటర్ కే రవి కుమార్ హాస్యాభినయ విభాగంలో ప్రథమ స్థానం పొంది కోలిండియా పోటీలకు ఎంపికయ్యారు. కీర్తన, గీత్, కర్ణాటక సంగీత్, కూచిపూడి, ఫోక్ డాన్స్ విభాగాల్లో బహుమతులు సాధించారు. జట్టు కెప్టెన్ చంద్రపాల్, సమన్వయ కర్త బీవీఆర్, తోటి కళాకారులు ఆనందం వ్యక్తం చేసి వారికి అభినందనలు తెలిపారు. కొద్ది రోజుల్లో ఉద్యోగ విరమణ పొందనున్న ఆర్జీ 3 ఏరియా సాంస్కృతిక సారథి చంద్రపాల్‌ను బెల్లంపల్లి జీఎం రవిప్రసాద్ సన్మానించారు.



బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న పుట్ట మధుకర్

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి.. సంక్షేమం

కాళేశ్వరం, నవంబర్11: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి.. సంక్షేమం సాధ్యమని మంథని ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. మహదేవపూర్ మండలానికి చెందిన కాంగ్రెస్ ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు పూతల శ్యామ్ శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. మంథనిలోని రాజగృహలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పుట్ట మధు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇక్కడ నియోజకవర్గ ప్రచార కమిటీ ఇన్‌చార్జి సెగ్గం రాజేశ్, మండల ఉపాధ్యక్షుడు కొండగోర్ల సంతోష్, మద్దులపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు పోతుల తిరుపతి, చంద్రుపల్లి సర్పంచ్ జాడి సురేందర్, కోఆప్షన్ సభ్యుడు మసూద్ అలీ ఉన్నారు.



మంథనిలో పూల విక్రయాలు..

# గోదావరిలో భక్తుల పుణ్య స్నానాలు

మంథని, నవంబర్ 11: మంథని గోదావరికి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించారు. ఆదివారం ఉదయం బోగి, సాయంత్రం దీపావళి పండుగను నిర్వహించనున్నారు. కేదారేశ్వర నోములు, ధనలక్ష్మి పూజలు చేసే భక్తులు ఉదయం నుంచి సాయంత్రం వరకు మంథని గోదావరి తీరంలో పట్టణంతో పాటు కమాన్‌పూర్, రామగిరి, ముత్తారం, మల్హార్ మండలాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి పుణ్యస్నానాలు ఆచరించారు. దీపావళి పండుగ కోసం పట్టణంలోని అంబేద్కర్‌చౌక్, గాంధీచౌక్, కూరగాయల

**మార్కెట్‌లో పూజా సామగ్రి కొనుగోళ్లతో సందడి**

మార్కెట్ ఏరియాతో పాటు పలు ఏరియాల్లో కుండలు, చిప్పలు విక్రయాలు నిర్వహించగా ధనలక్ష్మీపూజ, కేదారేశ్వర నోముల కోసం భక్తులు కొనుగోళ్లు చేపట్టారు. ధన లక్ష్మీపూజ, కేదారేశ్వర నోముల కోసం మహిళలు కుండలు, చిప్పలతో వివిధ రకాల పూలు, మామిడి ఆకులు, తోరణాలో పాటు ఇతర పూజా సామగ్రి కొనుగోలు చేశారు. దీంతో మంథని పట్టణమంతా సందడిగా మారింది.



కుండలు, ప్రమిదలు కొనుగోలు చేస్తున్న మహిళ లు

# మున్సిపల్ చైర్‌పర్సన్ వాహనం తనిఖీ

మంథని రూరల్, నవంబర్ 11: మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ వాహనాన్ని ఎక్లాస్‌పూర్ చెక్ పోస్టు వద్ద పోలీసులు తనిఖీ చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ప్రతీ వాహనాన్ని అధికారులు, సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ఎన్నికల ప్రచారానికి వెళ్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ వాహనాన్ని పోలీసులు నిలిపి తనిఖీ చేశారు. పుట్ట శైలజ సైతం వారికి పూర్తి స్థాయిలో సహకరించారు.